భార్యా భర్తల ఉద్యోగాలు చెరో ఊళ్ళో. ఉద్యోగాలకు బందీ లిద్దరూ. కలిసేదీ తక్కువ. 26 రోజుల తరువాత బావమరిది పెళ్ళికి కలుద్దామనుకున్నారు. పెళ్ళికి వచ్చారు. అంత హడావుడే! మరి వాళ్ళు మనసు తీరా కలిసిందెప్పుడు?

ఇద్దరు

ధరణికోట రమేష్ కుమార్

"నారాయణా!"

"పిలిచారా సార్?" గదిలోకి వచ్చిన అటెండర్ అడిగాడు.

"ఆఁ పోస్ట్‌మన్ వచ్చాడా, నాకేమయినా ఉత్తరాలున్నాయా?"

"ఇవ్వాళ ఆలస్యమైంది సార్. ఇంకా రాలేదు."

"ఇంకా రాలేదా?" కాస్త తృప్తి కలిగింది. "పోస్ట్‌మన్ వచ్చిన తరువాత నాకు ఉత్తరం ఉందీ, లేందీ తెలియచెయ్యి" చెప్పాడు.

'నీ పిచ్చి కానీ నీ కొచ్చిన లెటర్ నీకు ఇవ్వకుండా ఉంటారా' అడిగింది మనసు. అసహనంగా ఉంది మహేష్‌కి. ఒక్కసారి క్యాలెండర్ వైపు దృష్టి మరల్చి చూశాడు.

ఇవ్వాళ ఎనిమిది, అంటే కేవలం నాలుగు రోజుల్లో హరీష్ పెళ్ళి. ఇంకా మౌని నుంచి ఉత్తరం లేదు, తన ప్రోగ్రాం ఏంటి అనేది తెలియదు, ఆవిడ కార్యక్రమం స్పష్టంగా తెలిస్తే తను బయలుదేరడానికి అవకాశం ఉండేది.

"సార్, మిమ్మల్ని హాల్‌లోకి రమ్మంటున్నారు, ప్రకాశ్ సార్ టీ పార్టీ ఇస్తున్నారు" చెప్పాడు నారాయణ.

"ఆఁ వస్తున్నా" ముందున్న ఫైల్‌ని మూసి బయటికి కదిలాడు. ప్రకాశ్‌కి ప్రతి నమస్కారం చేసి "ఏంటి విశేషం?" అడిగాడు.

"నా భార్య కాపురానికి వచ్చింది సార్" సిగ్గుపడుతూ చెప్పాడు.

"వెరీ హాపీథింగ్. కంగ్రాట్యులేషన్స్."

"నిరుడు పెళ్ళి అయ్యింది. అయితే అమ్మాయి వయసు తక్కువగా ఉందని వాళ్ళ వాళ్ళు కాపరానికి పంపించలేదండి" మూర్తి అన్నాడు.

"ఫర్ ద హెల్త్ అండ్ ప్రాస్పరస్ లైఫ్ ఆఫ్ ప్రకాశ్" అంటూ స్వీట్ ప్యాకెట్స్‌ని ఓపెన్ చేశారు అందరూ.

కాఫీ ముగించి వచ్చి తన సీట్లో కూర్చున్నాడు. ఫైల్ తీసి ముందుంచుకున్నాడు. పని చేయాలనిపించలేదు.

ప్రకాశ్ మీద కాస్త అసూయ కలిగింది. హాయిగా ఉన్నాడు. తనూ ఉన్నాడు ఎందుకు? పెళ్ళై నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. కనుచూపుమేరలో కనిపించడం లేదు తాము కలిసి ఉండడం. కలిసేంతవరకు 'కలుస్తాం, కలుస్తాం' అంటూ కలలు కనడం, కలిసింతర్వాత కలిసి ఉండలేకపోవడం గురించి బాధపడడం, దూరంగా ఉంటూ విరహ వేదనని అనుభవించడం, ఏంటో జీవితం! అనుకోకుండా నిట్టూర్పు బయటపడింది.

"హొటల్ నుంచి భోజనం తీసుకురమ్మంటారా సార్?" అడిగాడు నారాయణ.

"వద్దులే నేనే వెళతా" చెప్పాడు మహేష్.

హొటల్ భోజనం గుర్తొస్తేనే అదో రకం బాధ పుట్టుకొస్తోంది. తిన్నాం అనే ఫీలింగ్ అవసరం. అందుకే తినడం. లేకుంటే ఈ హొటళ్ళు పెట్టే గడ్డి బాధపడుతుం దేమో!

బయటికి నడిచాడు.

మౌని - తన శ్రీమతి మౌనిక గుర్తొచ్చింది. నవరాగాలు విపించేటట్టు నవ్వే మౌని, ఆ వెనకే విడిపోయేటపుడు శోకదేవతలా కనిపించే మౌని రూపం గుర్తొచ్చాయి. తన పెళ్ళి ఒక్క నిమిషం మదిలో కదిలింది. పెళ్ళి కంటే ముందు మౌనితో పరిచయం గుర్తొచ్చింది.

"నా వుడ్‌బీ ఎం.ఎస్సీ గోల్డ్ మెడలిస్ట్" అందరితో గర్వంగా చెప్పుకోవడం గుర్తొస్తుంది.

"ఈ రోజుల్లో ఉద్యోగం రావడం అంటే మాటలా? అదృష్టవంతుడివి. పెళ్ళి అయి నెల తిరక్కుండానే మీ శ్రీమతికి ఉద్యోగం వచ్చింది" అందరూ అనడం గుర్తొచ్చింది.

"ఎం.ఎస్సీ. చేసి గుమాస్తా ఉద్యోగం ఏంటి?" అనే ప్రశ్నకి "మీరు చేయడం లేదూ మరి? నాకు సంతోషంగానే ఉంది" అన్న శ్రీమతి గుర్తొచ్చింది.

"అఫ్‌కోర్స్, మీ కేస్ జెనైన్. నేను కాదనను. మీ మిసెస్‌ది సెంట్రల్ గవర్నమెంట్ నాన్ ట్రాన్స్‌ఫరబుల్ జాబ్. మీరు అక్కడికి వచ్చి ఆరు నెలలు పూర్తి కాలేదు. మీకు జోనల్ ప్రాబ్లం ఉంది. కొంత కాలం అక్కడే చెయ్యండి. ఐ విల్ ట్రై మై లెవల్ బెస్ట్ దెన్" అని చెప్పిన కమిషనర్‌గారు గుర్తొచ్చారు.

"హలో! ఇంకా మీ పాట్లు తప్పలేదా? హొటల్ భోజనమేనా?" కలిసిన కార్తీక్ అడిగాడు.

"హాయ్, ఏంటి మీ పాట్లు తప్పిపోయినట్లు మాట్లాడుతున్నా రేంటి?"

"మాట్లాడడం ఏంటండి బాబూ! తప్పిపోతేను. ఫామిలీ పుటప్ చేశాను."

"రియల్లీ? కంగ్రాట్స్. మీ మిసెస్‌కి ట్రాన్స్‌ఫర్ అయ్యిందా?"

"ట్రాన్స్ఫర్ కాదు, రిజైన్ చేసింది. వచ్చే వెయ్యి రూపాయల కోసం చూసుకుంటే నా బ్రతుకంత అన్యాయం అయ్యేలాగుంది. అందుకే."

"మంచి నిర్ణయం. ఎలాగయితే నేం ఇంత కాలానికి. వన్స్ అగైన్ కంగ్రాట్స్!"

"ఓకే, మరి వెళతా. నా శ్రీమతి ఎదురుచూస్తుంటుంది" కార్తీక్ కదిలాడు.

'హాపీ పర్సన్' మనసులో అనుకున్నాడు.

"పన్నెండు రూపాయలు తీసుకుంటున్నావు. మూడు ముక్కలు పెడుతున్నావు. పోనీ అవయినా బాగుంటాయా, అదీ లేదు. ఒకే ఒకటి మంచి ముక్క. మిగిలినవి ఎముకలు. నీకేమయినా న్యాయంగా ఉందా?" ఎవరో హొటల్ యజమానితో గొడవ పడుతున్నారు.

భోం చేయడం మొదలుపెట్టాడు. 'కార్తీక్‌లా నువ్వూ నిర్ణయం తీసుకోకూడదూ?' అడిగింది మనసు.

కార్తీక్ అదృష్టవంతుడు. పరపతి గల కుటుంబంలో పుట్టాడు. ఇద్దరూ చదివింది ఒకటే అయినా, అతను ఒక గెజిటెడ్ ఆఫీసర్. మరి తను గుమాస్తా, తన జీతానికి కనీసం మూడు రెట్లుంటుంది కార్తీక్‌ది. కేవలం వెయ్యి రూపాయలు అంటూ తన శ్రీమతి ఉద్యోగాన్ని మాన్పించగలిగాడు. మరి తను? మనసు అనక తను జవాబు చెప్పుకుంది.

భోజనం అయ్యింది అనిపించుకొని ఆఫీసు వైపు కదిలాడు. ఆఫీసు దగ్గ రవుతుంటే కాళ్ళు తమ వేగాన్ని పెంచుకున్నాయి.

'వచ్చేసి ఉంటాడా?' అడిగింది మనసు.

'రాకుండా ఉంటాడా? రెండు కావస్తుంది' అనుకున్నాడు.

ఆఫీసులో అడుగు పెట్టగానే "సార్, మీకు ఉత్తరం వచ్చింది. దాన్ని టేబుల్ మీద పెట్టాను" చెప్పాడు నారాయణ.

ఒక్క నిముషం మొహం ఆనందంగా విచ్చుకుంది. మౌని చేతి వ్రాత చూడగానే ప్రాణం లేచి వచ్చింది. ఆత్రంగా చదవడం ప్రారంభించాడు.

ఉత్తరాన్ని వేగంగా చదివేశాడు ఒక్కసారి. మళ్ళీ మళ్ళీ చదివాడు. ఉత్తరాన్ని చదువుతున్నంతసేపూ ఆర్థంగా, తన బాధని వ్యక్తం చేస్తూ దిగులుగా ఉన్న మౌని రూపం

గుర్తొచ్చింది.

"పాపం మౌని!" అనుకున్నాడు ఒకటికి వందసార్లు.

కొన్ని కొన్ని సందర్భాల్లో చదువుకోవడం, ఉద్యోగం చేయడం కూడా తప్పుగా పరిణమిస్తాయని అంటారు, ఇలాంటివాళ్ళ కొరకే నేమో అది!

'అమ్మా, నాన్న, భర్తల్ని వదిలి ఉండాల్సి వచ్చింది పాపం' అంది మనసు.

అప్పు డెప్పుడో మౌని అన్న మాటలు గుర్తొచ్చాయి. "మీ కేంటి మహీ, మీరు మగవాళ్ళు! హాపీగా ఉండగలుగుతారు. బోర్, బోర్, అంటూ సినిమాలు చూడగలుగుతారు. మీరన్నట్టుగా అర్ధరాత్రులు లేచి టైం పాస్ అంటూ బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, ఊరి రోడ్లన్నింటినీ బలాదూర్ తిరగగలుగుతారు. అదే ఒక స్త్రీ ఇవన్నీ చెయ్యగలుగుతుందా? సినిమాలకయినా ఒంటరిగా వెళ్ళగలిగే పరిస్థితి లేదు, సెకండ్ షోలు కలలో నయినా తీరని కోరికలు. అంతెందుకు? ఒక రోజు కాస్త ఆరోగ్యం బాగా లేకపోయి వంట చేసుకోవడం కుదరక హోటల్ భోజనం చేయడం వీలవుతుందా? చేతకాని తరుణంలో ఆకల్ని చంపుకునే ప్రయత్నం చేయాలి. అంతే కదూ?"

మళ్ళీ ఒకసారి. మౌనిక ఉత్తరాన్ని చూశాడు. అంటే మౌని తమ్ముడి పెళ్ళికి కూడా ముందుగా రాలేని పరిస్థితిలో ఉంది, ఆ టైంలో ఆఫీస్ ఇన్‌స్పెక్షన్ అన్నమాట. పద్నాలుగవ తేదీ ఉదయం నాలుగు గంటలకి అక్కడికి చేరుకుంటుంది. అంటే తను పదమూడవ తేదీ రాత్రి రైలుకు బయలుదేరితే సరిపోతుంది. పెళ్ళి పద్నాలుగు రాత్రి తొమ్మిది గంటలకి సమస్య ఉండదు. ఆ రోజు పగలంతా కలిసి ఉండొచ్చు. ఆ తరువాత రోజు ఆదివారం. అంటే రెండు రోజులు కలిసి ఉండొచ్చన్నమాట. సెలవులు ఇద్దరివీ కూడా దాదాపుగా అయిపోయిన తరుణంలో రెండు రోజులు కలిసి ఉండగలగడం సంతోషకరం.

గడియారంలో టైం చూసుకున్నాడు మహేష్.

"నారాయణా!" పిలిచాడు అటెండర్‌ని.

"సార్" అన్నాడు నారాయణ.

"పదమూడవ తేదీ గోదావరికి ఒక బెర్త్ బుక్ చెయ్యి" డబ్బులు తీసిచ్చాడు.

"మీ పేరునే తీయమంటారా?"

"ఆఁ నా పేరునే" రాసిపెట్టి ఉన్న టెలిగ్రాం కాగితంలో 14వ తేదీ వేసి "ఈ టెలిగ్రాం కూడా ఇవ్వు" చెప్పాడు మహేష్.

"అంటే నువ్వు నీ శ్రీమతిని మూడు రోజుల్లో కలవబోతున్నా వన్నమాట!" జోక్ చేసినట్టుగా అంది మనసు.

"నోర్ముయ్యవోయ్! నీ కేం తెలుసు? ఇరవై మూడు రోజులయ్యింది నా శ్రీమతిని కలిసి" కసురుకున్నాడు మనసుని.

** ** **

రైలు ప్లాట్‌ఫారం మీద ఆగింది. కూలీల కోలాహలం ప్రారంభమయ్యింది.

"వైజాగ్ వచ్చిందాండీ?" ఆత్రంగా అడిగాడు అప్పుడే లేచిన పక్క బెర్తు వ్యక్తి.

"ఆఁ వైజాగ్ వచ్చేసిందండీ" చెప్పాడు మహేష్.

"ఇప్పటికే రెండు గంటలు లేట్ అయినట్టుంది" గడియారం చూసుకొని స్వగతంలో అనుకున్నట్టుగా అన్నాడు పక్కన కూర్చున్న బట్టతల ఆయన.

ప్లాట్‌ఫారం మీద కనిపించే మౌనిక కోసం కళ్ళు వెతుక్కుంటున్నాయి.

"ఒకచోటనే నువ్వు నిలబడితేనే బావుంటుందేమో, ఎలాగు నీ స్వీట్ హార్ట్ వెతుక్కుంటుంది కద నీ కోసం!" అంది మనసు.

సెకండ్లు ఎంతో టైంని తనలో నింపుకున్న ట్టనిపించింది. "అవును,మిస్టర్, నీ శ్రీమతి వచ్చి ఉంటుందంటావా?" ప్రశ్నించిన మనసుని భస్మం చేసేలా చూశాడు.

"హాయ్!" అంటూ పరుగులాంటి నడకతో వస్తున్న మౌనిక కనిపించింది.

మనసంతా ఆనందంగా పులకరించిపోయింది.

మౌనంగా పలకరించుకున్నాయి చూపులు. చూపులు ప్రశ్నించుకుంటున్నాయి, జవాబుల్ని కూడా ఇచ్చుకుంటున్నాయి.

"ఎన్ని గంటలకి వచ్చావోయ్?" అడిగాడు.

"జస్ట్ రెండు గంటల ముందు. వదండి" కదిలారు ఇద్దరూ.

మనిషి రెండు సందర్భాల్లో మాత్రమే మాట్లాడకుండా ఉంటాడు. అది మనసులో అసలు భావాలయినా ఉండకపోవడం వల్ల కాని, మనసంతా భావాలతో నిండి ఉన్నప్పుడు కాని. మౌనిక, మహేష్ ప్రస్తుతం రెండవ స్థితిలో ఉన్నారు.

'ఎంతెంతో మాట్లాడాలనుకున్నాం. ఏంటి, నోరు పెగలడం లేదు' అనుకున్నారు ఇద్దరూ విడివిడిగా.

"ఇన్‌స్పెక్షన్ ఎట్లా జరిగింది?" ఆటో స్టాండ్‌లో నిలబడ్డ మహేష్ అడిగాడు.

"ఇన్‌స్పెక్షన్ కద, ఇన్‌స్పెక్షన్ లాగానే జరిగింది. మా బాస్‌గాడు ఇలా చేయాలి, అలా చేయాలి అని మిస్‌గైడ్ చేశాడు. తీరా ఇన్‌స్పెక్షన్ పార్టీ ముందు వాళ్ళ కంటే ముందే ఎడాపెడా



వాయించేశాడు. చిన్నపాటి మెమో ఒకటి.''

''బాధపడుతున్నావా?''

''కమాన్, బాధపడటం ఏంటి? అలవాటయిపోయింది. అయినా డిపార్ట్‌మెంట్ హెడ్స్ పని చేస్తున్నారు - అని తెలియడానికి ఆమాత్రం మెమోలని ఇవ్వకపోతే ఎట్లా?'' నవ్వేసింది.

''అది సరే'' ఏదో అనబోయిన మహేష్‌ని, ''ఎలా ఉన్నారండీ ఇన్ని రోజులు, ఇరవై రోజుల పైనే అయినట్టుంది కదూ?'' అడిగింది.

''నో, ఇరవై కాదు, ఇరవై ఆరు'' అన్నాడు మహేష్.

బాధగా చూసింది మౌనిక.

''అది సరే, అందరూ వచ్చేశారా?''

''ఆఁ. మీరే చివరివారు. మీ కోసం ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు.''

అవసరం లేకపోయినా చేతుల్ని తగిలించుకునే ప్రయత్నం, శరీరం తగిలీ తగలక తగలడం, ఆ తగలడంతో తీయని ఆనందం.

''డైరెక్ట్‌గా విడిదింటికే పోదామంటావా?''

మాట్లాడలేదు.

''హోటల్ పేరు చెప్పు ఏదయినా.'' 'ప్లీజ్' అనే అభ్యర్థన ఉంది.

''మన కోసం అందరూ చూస్తుంటారు మహీ, బాగుండదేమో!''

''సభ్య సమాజంలో బ్రతుకుతున్న వాళ్ళం, అవునేమో'' అన్నది మనను.

నిరాశగా చూశాడు మౌనికని. 'అంతేనంటావా' అని అడిగినట్టుం దా చూపు.

'ప్లీజ్ న న్నర్థం చేసుకోవూ' అన్నట్టుగా చూసింది.

ఆటో వెళ్ళి విడిది ముందు ఆగింది.

''ఆయ్, అంకుల్ వచ్చారు!'' పరిగెత్తుకుంటూ వచ్చారు పిల్లలు. వలకరింపులూ, అవి ఇవీ అయిపోయాయి. నెమ్మది నెమ్మదిగా కార్యక్రమాలన్నీ సాగిపోతున్నాయి. ఎవరి హడావిడిలో వా ళ్ళున్నారు.

''ఏం టక్కా, పది రోజుల ముం దెప్పుడో వస్తావ్ అని అనుకుంటే ఇప్పుడా రావడం. ఏంటండీ బావగారూ, మీ రయినా చెప్పి ఉండాల్సింది'' నిష్ఠురంగా అన్నాడు పెళ్ళికొడుకు.

''ఇన్ని రోజులూ లేని లోటు, ఈ రోజు మీ అక్క తీరుస్తుందిలే, వర్రీ కాకు'' ఓదార్చాడు.

పనిలో నిమగ్నమయిపోయింది మౌనిక.

''అయ్యో పాపం, మీకు కంపెనీ ఇవ్వలేకపోతున్నాను. సారీ!'' అంటూనే వీలు దొరికినప్పు డల్లా కలిసి కూర్చోడానికి ప్రయత్నిస్తూ ఉంది.

స్వతహాగా మితభాషి అయిన మహేష్‌ది అంత తొందరగా కలిసిపోయే తత్వం కాదు. ఎవరితో నయినా కాసేపు మాట్లాడిన తరువాత మళ్ళీ వదాల కోసం వెతుక్కోవడం, ఎదుటివాళ్ళు భరించలేక కాసేపు మాట్లాడడం, తరువాత వెళ్ళిపోవడం.

''ఎంతో ఉత్సాహంగా ఊహించిన రోజు ఈ విధంగా గడిచిపోతుం దేంటీ?'' మొదటిసారిగా అనుకుంది మనను.

''నా కచేరీ గ్రాండ్ సక్సెస్ అయింది. నా గానం శ్రోతల్ని కదిలించేసింది.'' గొప్పగా చెప్పాడు బాలాజీ

''ఎలా?'' ఆశ్చర్యం ప్రకటించాడు శివాజీ.

''కచేరీ మొదలెట్టినప్పుడు అందరూ సీట్లలోనే ఉన్నారు. కచేరీ ముగిసేసరికి ఒక్కరూ లేరు. చూశావా ఎలాంటి కదలిక కలిగించానో!''

కె. వెంకటరామ అక్కయ్య [పామర్రు]

ఊహించని సమయంలో ఏ కొంత అవకాశం దొరికినా ఆనందంగానే ఉంటుంది కానీ మనను నిండా ఆలోచనని నింపుకొని వచ్చిన తరుణంలో ఏ కొంత డిసప్పాయింట్‌మెంట్ జరిగినా వెధవ మనను ఊరుకోలేదు.

''సమయం కుందేలులా పరిగెత్తింది నిన్నటి వరకు. తాబేలులా మారిపోయిం దేంటి?'' అంది మనను.

''ఊరికే కూర్చున్నాను బోర్‌గా ఉంది. ఏమయినా పని ఉంటే చూడండి'' అన్నాడు అటుగా వచ్చిన మామగార్ని.

''మీ కెందుకండీ శ్రమ? అయినా ఊరు కాని ఊరు. యు టేక్ రెస్ట్'' కదిలిపోయాడు.

అంతలోనే మధ్యాహ్న భోజనం అయిపోయింది, అన్ని విషయాల్లో ప్రత్యేకత. అయినా నిరుత్సాహంగా ఉంది.

''ఏవండీ!'' వచ్చింది మౌనిక.

''సో ఫుల్ బిజీ అన్నమాట!'' నవ్వుతూ చూశాడు.

''సారీ మహీ, నేను నిన్ను అనలే పట్టించుకోవడం లేదు కదూ?''

''ఏంటి మౌని వస్తున్నావా లేదా? మీ ఆయనతో కబుర్లు చెప్పుకుంటున్నావా ఇక్కడ తీరిగ్గా'' అడిగాడు మౌనిక కజిన్ రాజేంద్ర.

''షాపింగ్‌కి అర్జెంటుగా వెళ్ళాలి. ప్లీజ్ ఒక్క అరగంటలో వస్తాను'' అడిగింది.

ఏడ్వలేక నవ్వుతూ అన్నాడు ''ఓ.కే.''

''ఇదేంటండీ సార్, బాధపడిపోతున్నారు! ఎప్పుడూ మీ శ్రీమతి మీ దగ్గరే ఉండాలంటే ఎట్లా?'' ఇంకా ఏమో అంటున్నాడు.

'ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ ఇంటర్నల్ ఫీలింగ్' అని ఎవరో అనడం గుర్తొచ్చింది మహేష్‌కి.

భర్త ముఖం చూసిన మౌనికకి అర్థం అయ్యింది, తన మహీకి కోపం వచ్చిందని. ఇంకా రాజేంద్రని మాట్లాడనివ్వడం మంచిది కాదని ''వస్తానండీ'' అంటూ కదిలిపోయింది.

''అరగంటలో వస్తానన్నది'' వాచ్‌లోని టైంని చూసుకున్న మహేష్ మనను అంది. అప్పుడే గంట అయిపోయింది. ఎదురు చూపులు పెరిగిన కొద్దీ అసహనం పెరిగిపోయింది.

''బ్లడీ! నాకు అబద్ధం ఎందుకు చెప్పాలి! గంటన్నర పట్టుద్దని చెప్పొచ్చు కదా' అంది మనను.

'కమాన్ మహేష్, పెళ్ళి. అదీ తమ్ముడి పెళ్ళి. మరీ పెళ్ళినాడు వచ్చింది ఆమాత్రం పని చెయకపోతే ఎట్లా?' మనసులోని ఇంకో వైపు కసురుకుంది.

''అమ్మయ్య, రెండు గంటలు పట్టింది. పోనీ ఇప్పటికయినా వచ్చిందిలే'' తృప్తి పడింది మనను.

పెళ్ళి సమయం దగ్గర పడుతూంది. హడావిడి బాగా పెరిగిపోయింది. మొహమాటం అయినా మహేష్‌కి కూడా సమయం వేగంగా పరిగెత్తింది.

కొంగ్రొత్త ఆశల నడుమ జీవితంలోకి అడుగు పెడుతున్న వధూవరులు నూతన దంపతులుగా తమ హోదా మార్చుకున్నారు.

భోజనాల సమయం గడిచిపోయింది.

''కిరణ్, ఆంటీని పిలుచుకురా'' చెప్పాడు మహేష్.

''ఏంటండీ పిలిచారా?'' వచ్చింది.

''అవును డియర్, ఈ రోజు అంత ఇట్లా పాడవడం నాకు బాధగా ఉంది. ఈ రాత్రి అయినా కలిసి ఉండే ఆలోచన చెయ్యవా?'' అభ్యర్థనగా అడిగాడు.

''ప్లీజ్ అర్థం చేసుకోరూ? అది వీలవుతుందంటారా?''

''అదేంటి?''

''అందరూ ఇక్కడ ఉంటే మనం ఎక్కడికో వెళ్ళి గడుపుదామంటే ఎట్లా వీలవుతుంది? అందరూ ఏమనుకుంటారు?''

''అంతేనంటావా? మౌనీ నీ కో విషయం గుర్తుందా? మనం కలిసి ఇరవై ఏడు రోజులయ్యింది.''

''నేను కాదంటున్నానా చెప్పండి! ఆ మాత్రం పరిస్థితి అర్థం చేసుకోలేకపోతే ఎట్లా? రేపు ఎట్లాగూ కలిసి ఉంటున్నాం కదా! రోజంతా మీతోనే. ప్లీజ్ నర్దుకోండి.''

''ఏంటండీ సార్, అందరూ ఒకవైపు ఇదవుతుంటే మీరు ఏదో బాధపడుతున్నట్టునారు. చాలాసేపటి నుంచి చెబుదామనుకుంటున్నాను. మరీ పెళ్ళాం అంటే ఇంత క్రేజీగా ఉంటే ఎట్లా? అందరూ ఏమనుకుంటారు?'' అంటున్నాడు రాజేంద్ర.

కోపంగా విచ్చుకున్న కళ్ళు రాజేంద్రని చూశాయి, ఆ చూపులో వేయి భావాలు ''రోజూ పెళ్ళాంతో కలిసి ఉండేవాడు ఎన్నయినా మాట్లాడతాడు' అంది మనను.

''ఆంటీ, నిన్ను అమ్మమ్మ పిలుస్తోంది.''

''ఇప్పుడే వస్తాను'' వెళ్ళిపోయింది మౌనిక.

వ్యంగ్యంగా నవ్వుతున్నాయి రాజేంద్ర కళ్ళు.

నిద్రపోవడానికి ప్రయత్నించాడు. ఎంతో ఆనందంగా చాలా రోజుల తరువాత శ్రీమతితో గడపగలుగుతాను అని అనుకున్న ఆలోచనలన్నీ పేకమేడలై కూలిపోయిన భావన మహేష్ ఆలోచనల్లో.

** ** **

''ఏవండీ'' మౌనిక గొంతు వినిపించి మేల్కొన్నాడు.

''గుడ్‌మార్నింగ్ సార్, శ్రీవారూ! మేల్కోండి'' తనే అంది.

''ఆఁ అప్పుడేనా?''

''అప్పుడేనా ఏంటి? ఎనిమిదయిపోయింది. అందరూ టిఫిన్ లాగిస్తున్నారు.''

నిన్నటి రోజు గుర్తొచ్చింది మహేష్‌కి. కళ్ళల్లో

అదే భావాన్ని పలికించాడు.

"సారీ అండి, నిన్నటి గురించి పట్టించుకోకండి. ఇవ్వాళ్టి డే అంతా మీదే. కమాన్ లేవండి."

చిరునవ్వు కున్న విలువ వర్ణించరానిది. లేచి కూర్చున్నాడు మహేష్. ఒకటి వెనక ఒకటి అన్ని పనులూ అయ్యాయి.

ఆ రోజు ప్రోగ్రాం ఫిక్సప్ చేసుకుంటున్న దంపతుల దగ్గరికి రాజేంద్ర వచ్చాడు "మానీ, నిన్ను పిలుస్తున్నారు."

"జస్ట్ ఇప్పుడే, వన్ మినిట్" మానిక వెళ్ళిపోయింది.

అయిదు నిముషాల్లో నిరుత్సాహంగా వచ్చింది మానిక.

"ఏంటోయ్, అంత డల్‌గా ఉన్నావు!"

"మీ కెట్లా చెప్పాలో అర్థం కావడంలేదు."

"అదేంటి?" ఆందోళనగా అడిగాడు.

"మన ప్రోగ్రాం మారింది. తమ్ముడూ వాళ్లతో బావగారూ వాళ్ళు అన్నవరం వెళతారని అనుకున్నాం కదా, అయితే అక్కయ్య దేవాలయానికి వెళ్ళగూడదు. మనం వాళ్ళతో వెళితే బాగుంటుందని అంటున్నారు. అక్కడికి వెళ్ళినా మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ఇంట్లో ఉంటా'."

కోపంగా కళ్ళు మూసుకున్నాయి, బాధగా తెరుచుకున్న కళ్ళు 'ఇంతేనంటావా?' అని అడిగాయి.

"ప్లీజ్ రిలాక్స్ కండి. మీ రేమనుకుంటున్నారు చెప్పండి, వేరే ఏర్పాటు చేసుకోమని చెబుదాం."

"ఏమండీ మహేష్‌గారూ, మీ రేమనుకుంటున్నారు?" అటుగా వచ్చిన మానిక నాన్నగారు అడిగారు.

"అనుకునే దేముందండీ? మేము వెళతాం" మొహమాటాన్ని వేయినోళ్ళా తిట్టుకుంటూ అన్నాడు.

మెరుస్తున్న కళ్ళతో చూసింది మానిక తన భర్తని.

** ** **

"ఇంకా ఏంటి ఆలస్యం, ఎవ్రీ థింగ్ ఈజ్ రెడీ కద. స్టార్ట్ అవుదాం."

"ఎవ్రీ థింగ్ ఈజ్ రెడీ కానీ 9.08 దాకా వర్జ్యం ఉంది. అప్పుడు స్టార్ట్ అవ్వాలంట" భర్తతో చెప్పింది మానిక.

"మానికా, తమ్ముడితో పాటు మీరు వెళుతున్నారా" అడిగాడు రాజేంద్ర.

"అవునండీ, మీరూ వస్తున్నారనుకుంటా" అన్నాడు మహేష్.

"రావాలనే అనుకున్నాను. అయితే నా మిసెస్ రెండు రోజుల్లో గుడివాడ వెళ్ళాల్సి ఉంది. ఒక నాలుగు రోజులు ఉంటుం దక్కడ. అన్ని రోజులు వదిలి ఉండాలి, తన కొరకు ఉండిపోవాల్సి వస్తుంది ఇవ్వాళ" చెప్పాడు.

"బ్లడీ, నాలుగు రోజుల ఎడబాటు కొరకు ఇంత బాధపడిపోతున్నాడు, వేరే వాళ్ళ మీద కామెంట్ చేయాలంటే మాత్రం పులి" అనుకుంది మనను.

"ఈ సీజన్‌లో టెంపుల్ బాగా జనంతో నిండి ఉంటుంది. మరేం వర్రీ అవ్వాల్సిన అవసరం లేదు. నా ఫ్రెండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉన్నా డక్కడ. ఈ లెటర్ ఇవ్వండి వీలయినంత త్వరగా మీ పూజా కార్యక్రమం అయ్యేట్టుగా చూస్తాడు. గుడ్‌లక్. వస్తా" వెళ్ళిపోయాడు రాజేంద్ర.

"వెరీగుడ్. పూజా కార్యక్రమానికి రికమండేషన్లు" అంది మనను.

ఒక చిన్నపాటి గుంపుని తీసుకొని బయలుదేరింది టాక్సీ.

మానిక మొహమయినా కననవడుతుందేమో నని చూశాడు. కానీ ఎక్కడ.

"ఇంతమంది ఉండగా మళ్ళీ మేం అవసరమయ్యామా" ప్రశ్నించింది మనను.

ఇద్దరూ ఉద్యోగం చేయకుండా ఉన్నట్లయితే గడవని తమ నగటు బ్రతుకు గుర్తొచ్చింది మహేష్‌కి.

సరైన ఉద్యోగాల్ని కల్పించలేని ఈ వ్యవస్థ మీద పళ్ళు నూరుకున్నాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి గుమాస్తాగా ఉద్యోగం రావడం ఆనందంగా తాము భావించడం ప్రపంచ వింతగా అనిపించింది.

కారు గుర్, గుర్ మని శబ్దం చేస్తూ ఆగిపోయింది.

"ఏంటీ, ఏమయ్యింది?" అందరి నోటంట ప్రశ్న.

"ఆగండి. చెక్ చేస్తాను. రిపేర్ వచ్చినట్టుంది" డ్రైవర్ అన్నాడు.

బాయినెట్ లేపి మూతి విరుస్తున్న డ్రైవర్‌ని అడిగాడు మహేష్ "ఏం జరిగింది?"

"అదో ఆ కనిపిస్తుంది చూశారా, ఆ పార్ట్ చేంజ్ చెయ్యాలి, దాని కొరకు వైజాగ్‌కి వెళ్ళాలి."

"ఇదేంటయ్యా స్టార్ట్ అయ్యేముందు అన్నీ సక్రమంగా ఉందీ, లేందీ చూసుకోవద్దూ? మమ్మల్ని చంపడమేంటి?"

"న న్నేం చెయ్యమంటారు సార్? నేను చెబుతూను ఉన్నాను మా ఓనర్‌గారికి. ఒక రెండు రోజులు షెడ్‌లో ఉంచండి అంటూ. ఎక్కడా నా మాట వింటేనా, మ్యారేజెస్ సీజన్, రెండు రోజులుంటే ఎంత లాసో తెలుసా అంటూ లెక్క ర్లిచ్చాడు."

వక్క నున్న కిలోమీటర్ రాయి వైజాగ్ నుంచి 35 కిలోమీటర్లు వచ్చేసినట్టుగా చెబుతూంది.

ఆ పార్ట్‌ని ఇంజన్ నుంచి విప్పి లారీ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు డ్రైవర్.

మానిక మొహం కళాకాంతుల్ని కోల్పోయింది. అలా, అలా ఎదురుచూస్తూ గడపాల్సొచ్చింది డ్రైవర్ కోసం.

"బావగారూ, ఆకలంధి" చివరికి పెళ్ళికొడుకు కూడా అడిగాడు.

దగ్గర్లో ఉన్న ఊరి దాకా వెళ్ళి టిఫిన్స్ తీసుకువచ్చి అందరికీ ఇవ్వాల్సి వచ్చింది.

"బావగారూ, సారీ అండి, మీకు శ్రమ నిస్తున్నాను" బావమరిది మాటలు.

నాలుగు గంటల సమయంలో వచ్చాడు డ్రైవర్.

"రిపేర్ అయిపోయినట్టేనా?"

"ఎంత సార్, ఓ అరగంట, ఇంక స్టార్ట్ అవ్వచ్చు."

ఇక అన్నవరం స్వామి వ్రతం. యాచక వృత్తి తప్పు కాదు, మాకు దొరికిన వరం అన్న లెవల్‌లో పూజారి డిమాండ్‌లు. ఇచ్చే డబ్బుల్ని బట్టి, రికమండేషన్లని బట్టి వ్రతంలోని రకాలు. 50 రూపాయల నుంచి 500 రూపాయల వరకు ఛార్జీలు, దేవుడు దగ్గరవుతుంటే ఛార్జీలు పెరగడం మామూలే!

ఆ రోజు స్వామి వ్రతం జరవకపోయినట్టయితే జీతం కట్టు అవుతుందని పూర్తి జ్వరంతో ఉన్నా మూతలు పడుతున్న కళ్ళని తెరుచుకునే ప్రయత్నం చేస్తూ మంత్రాలు చదువుతున్న మునలి బ్రాహ్మడు.

"అమ్మయ్య, వ్రతం అయిపోయింది" అనుకున్నా రంతా.

ఇంటికి చేరేసరికి 7.30 అయ్యింది.

"మానీ, నీ బండి 9.10కి కదూ?"

"కాదండీ. ఇప్పుడు 8.45కే."

"మరి మీ బండి?"

"నాది 9.15కి. నీకు నేనే సెండాఫ్ ఇస్తానన్నమాట!"

హడావుడిగా బయలుదేరారు. సిగ్నల్ ఇచ్చారు బండికి.

"సారీ మహీ, నన్ను క్షమించరూ?" అడిగింది మానిక.

'ఎంతో ఉత్సాహంగా వచ్చిన మనం కనీసం గంటసేపయినా ఆనందంగా మాట్లాడుకోలేదే' అనే భావన.

దీనంగా చూశాడు మహేష్.

"మన దురదృష్టం కాకపోతే ఎప్పుడూ లేట్‌గా వచ్చే రైలు ఇవ్వాళ మరీ ఠంచనుగా వచ్చిందేంటి?"

"అదృష్టవంతులని ఎవరూ పాడు చేయలేరు, దురదృష్టవంతులం మరి! మనల్నెవరు బాగు చేయగలుగుతారు?"

"బండి స్టార్ట్ అవుతూందండీ, అన్నీ వివరంగా ఉత్తరంలో రాస్తాను. ఈసారి మాత్రం తీరికగా కలుద్దాం" కంటి నిండా నీళ్లతో అంది మానిక.

బండి కదిలిపోయింది. ఒంటరిగా ప్లాట్‌ఫారం మీద మహేష్.

"కొద్ది నిముషములలో..." తను ఎక్కవలసిన రైలు ప్లాట్‌ఫారం మీదికి వస్తున్న సంగతి అనౌన్స్ చేస్తున్నారు రైల్వే సిబ్బంది. ★

లేఖ ఖరీదు

1940 జూన్ 10వ తేదీన ఇటలీ నియంత ముస్సోలినీ రాసి న్యాయంగా చదివిన ఒక పత్రం లండన్‌లోని ఒక వేలంపాటలో 10,000 డాలర్లకు అమ్ముడుపోయింది. ఆ రోజుల్లో ఇంగ్లండు, ఫ్రాన్స్ దేశాల పైన యుద్ధాన్ని ప్రకటించిన ఈ పత్రం ఇటలీ ప్రజలకు చాలా నష్టాన్ని కలిగించింది.

పల్లాల సుషమ [బలపాల]